

పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న సీఐ స్వామిగౌడ్

# మందుతాగి బండ్లు నడుపొద్దు

**తూప్రాన్, వెలుగు:** మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ సీఐ స్వామి గౌడ్ హెచ్చరించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో డ్రైవర్లకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వెహికిల్స్‌కు అన్ని సర్టిఫికెట్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. రూల్స్‌పాటించకపోతే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల వాల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. కార్యక్రమంలో తూప్రాన్ ఎస్సై సుభాష్, డ్రైవర్లు పాల్గొన్నారు.